# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
## (UGC - AUTONOMOUS)

## Report on
## CEO Speak Session on Engineering students – Corporate Journey
## Organized by Dept. of ME & III Cell - MITS
## 15 September 2016



**Submitted by: Mr. P. Venkataramana, Asst. Professor & Mr. Rayudu Peyyala, Assoc. Professor, Dept. of. Mechanical Engineering.**

There was an interactive session of CEO, Mr. Ramana Prasad Alam – Chief Executive Officer of Amararaja Electronics Ltd. (a subsidiary of Amara Raja Group) with the Final year Mechanical engineering students, followed by a meet with the Principal, Dean-IIIC, Placement Officers, Faculty of All the departments.

**This CEO meet session is a part of the MOU with Confederation of Indian Industry (CII):**
**The meet with the Students-**
Highlights**: Duration of the session: 10.45 AM to 12.00 Noon.**
Mr. Ramana Prasad delivered his speech focusing on what is a career? How to choose a career? Various options in store for students in the fields of Manufacturing, Design, Quality management, Maintenance, Project erections, marketing, etc. The available industrial sectors, introductory positions and expectation of the companies had been discussed. He introduced Amararaja Group, the chairman's dream and realization, the products, the opportunities in manufacturing sector etc. Mr. Prasad Alam positively responded to the students in connection with projects and other aspects.

**CEO meet with MITS Faculty held at 10.00AM progressed upto10.40AM:**

**Participants: Dr C. Yuvaraj,** Principal, Dean IIIC, ME HOD, EEE HOD, ECE HOD, CSE HOD, Physics HOD, Chemistry HOD, Autonomous In charge, Placement officers, Mr Rayudu Peyyala – Associate Prof ME, and few senior faculty members from all the departments.
The discussion started with the introduction of Mr. Ramana Prasad Alam to MITS faculty members. Discussion was orientated towards grooming the students as per the industrial needs. Mr. Ramana Prasad Alam insisted on more industry interactions to industrial knowledge to neet Industrial needs. He suggested that the faculty members need to spend at least a week days in any Industry. The manufacturing faculty should spend time with a manufacturing industry; the Thermal faculty should spend time with a Thermal company etc.
Once the faculty understands the needs of the company, he supposed to include the related syllabus to the students which helps the students employability.

**Brief Profile:**
**Mr. Ramana Prasad Alam ,CEO,Amara Raja Electronics Ltd, Amara Raja Group.**

Ramana Prasad Alam is a member of apex CORORATE COUNCIL of Amara Raja Group, with gross sales revenue of Rs. 4,000 Cr (2012 -13). The group manages a diversified portfolio of businesses -- Power Electronics, EPC Contracts, Sheet Metal, Plastics, Fruit Pulp & Beverages and infrastructure projects. Amara Raja Batteries Ltd, the 2nd largest manufacturer of Automotive **(AMARON)** and Industrial storage batteries in India, is the flagship of the group. He has a total of 26 years of work experience backed up by proven performance, coupled with exposure to diverse businesses within the Group.He has the unique opportunity of participating in the growth of the company from its inception to the current scale of about Rs.3000 Cr, including related diversification. Member of the core team involved in setting up the Automobile Battery division, responsible for the overall strategy with involvement in Market Research, product development and Brand Development, leading to the launch of **AMARON™**batteries into Aftermarket. He had managed the P&L responsibility for Automotive Battery Business (gross sales of **Rs1100 Cr** – FY 2011) with a total manpower of 2200 in the business unit, reporting to M.D., leading a team of functional Heads.

He has successfully delivered high growth in both B2B as well as B2C segments.

He also has long experience in closely working in Joint Ventures with Global Companies.

**Paper Clips:**

## విద్యార్థులకు పరిశ్రమలలో ఉపాధి అంశంపై మిట్స్ కళాశాలలో ఉచిత శిక్షణ

**కురబలకోట., సెప్టెంబర్ 15 (కెఎన్ఎన్)** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం వారు అధ్యాపకులకు మరియు విద్యార్థులకు ఇంజనీరింగ్ స్టూడెంట్ కార్పోరేషన్ జర్నీ అను అంశంపై అవగాహనా సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన అమరరాజా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ చీఫ్ ఇఓ రమణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ సెక్టార్‌లో రాణించాలంటే ముందుగా పరిశ్రమల వారు ఏమి కోరుకొంటున్నారో పసిగట్టాలని అన్నారు. విద్యార్థులు ఆ నైపుణ్యాలను మెరుగు పరచు కోవాలని అన్నారు. అధ్యాపకులు కూడా పరిశ్రమలలో ఇప్పుడు జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు దీక్షతో ధైర్యం కోల్పోకుండా శ్రమించి లక్ష్యాలను సాధించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మేక్ఇన్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఎన్నో పరిశ్రమలను తీసుకు వస్తున్నదని అన్నారు. వాటిపై విద్యార్థులు దృష్టి సారించాలని అన్నారు. ఉచిత నైపుణ్యాల శిక్షణా కేంద్రంను కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ మరియు మిట్స్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో ఉచిత శిక్షణ పొంది విద్యార్థులు అవగాహన పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రమణప్రసాద్

Fri, 16 September 2016
epaper.prabhanews.com//c/13236891

## ఇంజనీరింగ్‌లో నైపుణ్యత ఉంటేనే ఉద్యోగాలు

**- అమరరాజా ఎలక్ట్రానిక్ సిఈఓ రమణప్రసాద్**



మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ విద్యావిధానంలో నైపుణ్యత ఉంటేనే ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని అమరరాజా ఎలక్ట్రానిక్ లిమిటెడ్ హైదరాబాద్ ఛీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి(సిఈఓ) రమణ ప్రసాద్ తెలిపారు. గురువారం అంగళ్ళులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం వారు అధ్యాపకులకు, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంజనీరింగ్ స్టూడెంట్స్ కార్పోరేట్ సెక్టార్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అమరరాజా సిఈఓ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్పోరేట్ సెక్టార్లలో రాణించాలంటే ముందుగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విద్యావిధానంలో స్కిల్ రూపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు పొందాలన్నా విద్యావిధానంలో సాంకేతిక అభివృద్ధి పొంది ఉండాలన్నారు. అధ్యాపకులు కూడా విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన విద్యను బోధించి వారి ఉజ్వల భవిష్యత్తుకు సహకరించాలన్నారు. స్కిల్ ఉన్న ప్రతి ఒక్కరూ సమాజంలో రాణిస్తారన్నారు. విద్యార్థులు కూడా లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కళాశాలలో ఇంజనీరింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

Thu, 15 September 2016
epaper.vaartha.com//c/13236960

## మిట్స్‌లో అవగాహన సదస్సు

**ప్రజాశక్తి- కురబలకోట :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు కార్పొరేట్ జర్నీ అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అమర్‌రాజా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. అధ్యాపకులు పరిశ్రమలలో ఇప్పుడు జరుగుతున్న వాటిని దృష్టిలో ఉంచుకొని సిలబస్‌ను పొందుపరిచి విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు వారి విభిన్న పద్ధతుల ద్వారా తమదైన శైలితో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఎన్నో అంశాలను దృష్టిలో ఉంచుకొని తద్వారా ఏర్పడే ఉపాధి అవకాశాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. 14కోట్ల వ్యయంతో అమర్‌రాజా వారు రూపొందించిన నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో ఉచిత శిక్షణకు విద్యార్థులను వారు



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఐఐటిసి రాంప్రసాద్‌రాజు, పి.వెంకట్రమణ, సిఐఐ ప్రతినిధి అజయ్, రాముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

Fri, 16 September 2016
epaper.prajasakti.com/c/13236854

## అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**కురబలకోట:** పారిశ్రామిక రంగాల్లో పరిశ్రమలకు తగ్గట్టుగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అమ రరాజా ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్ సీఈవో రమణప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానిక్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ స్టూడెంట్-కార్పొరేట్ జర్నీ అనే అంశంపై అధ్యాపకులకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ రంగంలో తీవ్ర పోటీ నెలకొందని ఈ పోటీని ఎదుర్కొవడానికి అధ్యాపకులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మేక్ ఇన్ ఇండియా నినాదంతో పరిశ్రమల స్థాపనకు చేయూత



సదస్సులో ప్రసంగిస్తున్న రమణప్రసాద్

నిస్తున్నాయని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Fri, 16 September 2016
epaper.andhrajyothy.com//c/13236656